




VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 122 శనివారం 03 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-



## వైకుంఠ సమారాధన



మంచితనానికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి మా అభివృద్ధికి నిరంతరం శ్రమించిన మా అమ్మ కీ॥శే॥ శ్రీమతి కూరపాటి పార్వతమ్మ గారు మమ్మల్ని వదిలి స్వర్గానికి చేరినారు. వారి మరణం మాకు తీరని లోటు. పవిత్రమైన వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ శ్రీమతి కూరపాటి పార్వతమ్మ గారు
W/o. కీ॥శే॥ శ్రీ పాండురంగ చౌదరి
ఆత్మకూరు

కుమారుడు - కోడలు
కె.విజయ్ చౌదరి - కె.శ్రీవల్లి

మనవళ్లు: ధృవ, చెరిత్ కృష్ణ

కుమార్తెలు - అల్లుళ్లు
కె.వరలక్ష్మి - కీ॥శే॥ కె.భాస్కర్
సి.సరళ - సి.నారాయణ చౌదరి

మనవరాళ్లు: మోక్షిత, వైష్ణవి, గీతిక, కార్తిక, ద్వార్వికి

గమనిక: 3-10-2026 నేడు శనివారం మా స్వగృహం KPM Complex, ఆత్మకూరు నందు 12 గంటలకు వైకుంఠ సమారాధన జరుగును.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# నేడు పట్టణంలో కెపిఎం ట్రాన్స్ పోర్టు ఓనర్ కురుపాటి పార్వతమ్మకు అశ్రునివాళి

- 30 సంవత్సరాల పైగా ఆత్మకూరు ప్రాంత ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు
- కెపిఎం సంస్థను స్థాపించిన స్వర్గీయ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాండురంగ చౌదరి
- నిరుద్యోగులకు ఎంతోమంది కి ఉపాధి అవకాశాలు కల్పించిన కెపిఎం కుటుంబం
- ఆత్మకూరు పేద ప్రజలకు అండగా నిలిచిన ఆదర్శ దంపతులు స్వర్గీయులు
- తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు వెళ్తున్న 16వ వార్డు మాజీ కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి
- నేడు కురుపాటి పార్వతమ్మ కు ఘన నివాళి అర్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి



ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

ఆత్మకూరు ప్రాంతంలో ఎన్నో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 30 సంవత్సరాలకు పైగా సేవా కార్యక్రమాలలో రాజకీయంగా ఆర్థికంగా ముందుండి నడిపించిన కెపిఎం ట్రాన్స్పోర్ట్ ఓనర్ పార్వతమ్మ గత నెల 23వ తేదీన అనారోగ్యంతో చికిత్స తీసుకుంటూ ఆమె ఆకస్మికంగా మృతి చెందింది నేడు ఆత్మకూరు పట్టణంలో కెపిఎం నివాసంలో స్వర్గీయ కురుపాటి పార్వతమ్మకు అశ్రు నివాళి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పార్వతమ్మ కుమారుడు పట్టణ 16వ వార్డు మాజీ కౌన్సిలర్ విజయ్ చౌదరి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు స్వర్గీయ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాండురంగ చౌదరి. ఆయన సతీమణి, స్వర్గీయ కురుపాటి పార్వతమ్మ దంపతులకు అశ్రూ నివాళులర్పించేందుకు ఆత్మకూరు ప్రాంతంలో పెద్ద ఎత్తున తరలిరానున్నారు ఈ నేపథంలోనే ఈ ఇద్దరు ఆదర్శ దంపతులు చేసిన సేవా కార్యక్రమాలను ఒకసారి గుర్తు చేసుకుందాం మొట్టమొదటిసారిగా ఆత్మకూరు పట్టణంలో 30 సంవత్సరాలకు పైగా కేపీఎం ట్రాన్స్పోర్ట్ ఓనర్ గా కురపాటి పార్వతమ్మ వ్యాపార రంగంలో భర్త సహకారంతో ముందుకు వెళ్లి రాజకీయంగా ఆర్థికంగా కష్టపడి నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కేపీఎం సంస్థను స్థాపించి నేడు సమాజంలో స్వర్గీయులు ఇద్దరు ఆదర్శ దంపతులుగా ఆత్మకూరు ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా నిలిచారు వారిని స్మరించుకుంటూ ఆదర్శ దంపతుల కుమారుడు 16వ వార్డు మాజీ కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు వెళ్తున్నారు ఈ నేపథ్యంలోనే కురుపాటి పార్వతమ్మ తమ జీవితంలో ఎన్నో కష్టాలను ఎదురుకొని రాజకీయంగా జడ్పిటిసి ఎన్నికలో నిలిచారు మరోఅవకాశం రావడంతో రాజకీయాలలో కీలక పాత్ర పోషించారు అలాగే 2000 సంవత్సరంలో ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ స్వర్గీయ మోమిన్ జిలానిపై కురుపాటి పార్వతమ్మ ఎన్నికల బరిలో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో ఓటమి చెందిన నిరాశ చెందకుండా ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే విధంగా కృషి చేశారు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి పేద ప్రజల మనసుల్లో నేటికీ స్వర్గీయులుగా ఉన్న ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పాండురంగ చౌదరి, స్వర్గీయ కేపీఎం ట్రాన్స్పోర్ట్ ఓనర్ కురుపాటి పార్వతమ్మ నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు నేడు పట్టణంలో 11వ రోజు కురుపాటి పార్వతమ్మ నివాసంలో అశ్రునివాళి కార్యక్రమాన్ని కి పలువురు ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు

# కరవు సీమను.. సిరుల సీమగా మారుస్తాం









విజయవాడ, అక్టోబరు 2, వార్త సాక్ష్యం

కరవు సీమగా పేరున్న రాయలసీమను రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో ప్రపంచస్థాయి ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. రైతులకు సాగునీరు అందిస్తే రాయలసీమ రైతులు బంగారం పండించగలరని, యాపిల్ నుంచి స్ట్రాబెర్రీ వరకు వివిధ రకాల పంటలు పండించే సామర్థ్యం సీమ రైతులకు ఉందని అన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చే దిశగా మదనపల్లెలో శుక్రవారం చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ నిర్మాణాలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ తదితరులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమం ప్రారంభంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నేతలు నివాళులర్పించారు.

**యువగళంలో చూసిన కష్టాలే 'మిషన్ రాయలసీమ'**

యువగళం పాదయాత్రలో రాయలసీమ రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చూశానని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రైతుల ఆదాయం పెంచాలనే లక్ష్యంతో 2023 జూన్ 7న కడపలో 'మిషన్ రాయలసీమ'ను ప్రకటించానని, అందులో ప్రధాన అంశంగా రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు చెప్పారు. నాడు ప్రకటించిన లక్ష్యం ఇప్పుడు కార్యరూపం దాల్చుతోందన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చి ప్రాంత ముఖచిత్రాన్ని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లలో రూ.లక్ష కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

**గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు**

మహాత్మా గాంధీ జయంతి రోజున రాయలసీమలో చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా రైతు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకారంతో కరవు సీమను రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాయలసీమ రైతుల ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను అనుసంధానం చేసేలా మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు.

- రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్
- మదనపల్లెలో చారిత్రక శంకుస్థాపన.. రైతు ఆదాయమే లక్ష్యం
- యువగళం నాటి 'మిషన్ రాయలసీమ'కు కార్యరూపం
- అనంత్ అంబానీ ఇక ఆంధ్రా ముద్దుబిడ్డ.. సీఎం చంద్రబాబు

**అనంత్ అంబానీ ఆంధ్రా ముద్దుబిడ్డ**

ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వామిగా ముందుకు వచ్చిన అనంత్ అంబానీ ఇక ఆంధ్రా ముద్దుబిడ్డ, తెలుగు బిడ్డ అని పేర్కొన్నారు.

**'రాయలసీమకు ఏదో ఒకటి చేయండి'**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. తాను ఎప్పుడు కలిసినా సీఎం చంద్రబాబు రాయలసీమకు ఏదో ఒకటి చేయాలని కోరేవారని తెలిపారు. ఆయన కృషి, పట్టుదల వల్లే ఇంత పెద్ద కార్యక్రమం కార్యరూపం దాల్చిందన్నారు. రాయలసీమ రైతుల దృఢ సంకల్పానికి తోడుగా సేవ చేసేందుకు అనంత్ అంబానీ ముందుకు రావడం అభినందనీయమన్నారు.

**సాంకేతికతతో రైతు ఆదాయం పెంపు**

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ మాట్లాడుతూ.. భారతదేశం గ్రామాల్లోనే జీవిస్తుందన్న మహాత్మా గాంధీ మాటలను



ప్రస్తావించారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

**రాయలసీమ అభివృద్ధికి కీలక అడుగు**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాయలసీమను కరవు సీమగా కాకుండా ప్రపంచస్థాయి ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఉద్యాన పంటల సాగు, నీటి సంరక్షణ, రహదారులు, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి రంగాలను అనుసంధానం చేస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తున్నట్లు వివరించారు. మదనపల్లెలో జరిగిన ఈ కార్యక్రమం రాయలసీమ వ్యవసాయ రంగంలో కొత్త దిశకు నాంది పలికింది. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పంటలకు మార్కెట్ అనుసంధానం, వ్యవసాయ రంగానికి కొత్త అవకాశాలు అందుబాటులోకి ఉన్నాయి

# సంపాదకీయం

## నాలుగు స్తంభాలూ కూలుతున్నాయి!



మహాత్మాగాంధీ తన జీవితంలో చివరి మూడు దశాబ్దాలు బ్రిటిష్ వలసపాలన నుంచి భారత్‌కు స్వాతంత్ర్యం సాధించడంలో గడిపారు. 'స్వతంత్ర భారతదేశం ఎలా ఉండాలి?' అన్నదానిపై ఆయన తన భావనలను ఆ కాలంలో అరుదుగా రాశారు, మాట్లాడారు. అయితే 1922 మార్చిలో స్వరాజ్‌కు ఆయన ఒక చిన్న, సంక్షిప్త నిర్వచనాన్ని ప్రతిపాదించారు. నేడు మనం మళ్లీ దానిని గుర్తు చేసుకుని, స్ఫూర్తి పొందవలసిన అవసరమున్నది. అస్పృశ్యత నిర్మూలన, ఖద్దర్ ఉత్పత్తి, హిందూ–ముస్లిం సమైక్యత, అహింసా సాధన అనేవి ఆయన ఆశించిన స్వరాజ్‌కు పునాదులుగా ఉన్నాయి. స్వరాజ్ సౌధం ఎల్లప్పుడూ ఆధారపడి ఉండే నాలుగు మూల స్తంభాల్లో ఒక్కదాన్ని తొలగించినా మొత్తం సౌధమంతా కూలిపోతుంది. స్వరాజ్ స్వరూప స్వభావాలకు ప్రాతిపదికలు అయిన ఆ నాలుగు ముఖ్య అంశాలను మరింతగా వివరంగా చూద్దాం. 'అస్పృశ్యత నిర్మూలన'ను విశాలార్థంలో సామాజిక న్యాయంగా నేడు మనం భావించవచ్చు. కులపరమైన అసమానతలే కాకుండా జెండర్ అసమానతలను సమూలంగా తొలగించడమే సామాజిక న్యాయం. కాంగ్రెస్‌లోని ఇతర సవర్ణ నాయకులు నెహ్రూ, పటేల్, బోస్ వలే కాకుండా భారత స్వాతంత్ర్య సాధనకు అస్పృశ్యతా దురాచారం ఎలా అవరోధమవుతుందో గాంధీకి నిశిత, సమగ్ర అవగాహన ఉంది. అస్పృశ్యత ఒక 'పాపం' అని, దానిని పాటిస్తున్నవారు 'హిందూ ధర్మ వినాశకులు' అని ఆయన నిరసించారు. మహిళా విముక్తి విషయమై కూడా గాంధీ పరిపూర్ణ శ్రద్ధ వహించారు. 1917లో వెలువరించిన ఒక ప్రసంగంలో గాంధీ ఇలా అన్నారు: 'మహిళలు పురుషుల సహవాసులు, మానసిక సామర్థ్యాలలో సమానులు. పురుషుని సమస్త కార్యకలాపాలలో పాల్గొనే హక్కు ఆమెకు ఉన్నది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విషయంలో పురుషునికి ఎంత హక్కు ఉన్నదో మహిళకూ అంతే సమాన హక్కు ఉన్నది'. వలస పాలకులకు వ్యతిరేకంగా గాంధీ నిర్వహించిన సత్యాగ్రహాలు అన్నిటిలోనూ మహిళలు కీలకపాత్ర వహించారు. గాంధీ మహాత్ముని సాంఘిక సంస్కరణల అజెండాకు పరిమితులు ఉన్నాయి. అస్పృశ్యులను గౌరవప్రదంగా పిలిచేందుకై 'హరిజన్' అనే పదాన్ని ఆయన సృష్టించారు. ఇప్పుడు దాని స్థానంలో 'దళిత్' అనే పదం వాడుకలోకి రావడం ఒక వివేకవంతమైన కాలానుగుణ్య మార్పు. సంప్రదాయ ఆర్థిక వ్యవస్థలో మహిళలు పాల్గొనడంపై గాంధీ అభిప్రాయాలు సందిగ్ధ స్వభావంతో ఉండేవి. అయినప్పటికీ కుల దౌష్ట్యాలను, జెండర్ వివక్షను వ్యతిరేకించడంలో, వాటిని రూపుమాపే కృషిలో తన సమకాలీన జాతీయవాదులు అందరికంటే ఆయన చాలా అభ్యుదయాత్మకంగా ముందుండేవారు. ఖద్దర్ తయారీకి మహాత్ముడు ఇచ్చిన విశేష ప్రాధాన్యం గురించి చూద్దాం. గాంధీ కాలంలోనూ, ఆనాటి నుంచి ఈనాటి దాకా ఖద్దర్ తయారీ అంటే చులకనభావం వ్యక్తమవుతోంది. ఖద్దర్‌ను అంగీకరించడం అంటే ఆర్థికాభివృద్ధిని పెంపొందించే పారిశ్రామిక ఆర్థిక కార్యకలాపాలను తిరస్కరించడంగా పరిగణన అవుతుంది. అయితే స్వతంత్ర భారతదేశం ప్రస్తుతం అనుసరిస్తున్న ఆర్థికాభివృద్ధి బాట అనేక సమస్యల (సంపద కేంద్రీకరణ, గౌరవప్రద, అర్థవంతమైన ఉపాధి అవకాశాల కొరత, పర్యావరణ విధ్వంసం)కు కారణమవుతోంది. ఈ నేపథ్యంలో గాంధీ ఆర్థిక భావాలకు ఇప్పటికీ కొంత ప్రాధాన్యత ఉంది. ఆయన నిర్వహించిన ఖద్దర్ ఉద్యమం శ్రమ గౌరవానికి, స్థానిక స్వావలంబనకు ప్రాధాన్యమిచ్చింది. ప్రకృతిని, సహజ వనరులను విచక్షణాయుతంగా ఉపయోగించుకోవడం ఎంత ముఖ్యమో ఆయన తరచూ రాస్తుండేవారు. అనేక విధాలుగా గాంధీ ముందస్తు పర్యావరణవాది. వాయు, జల కాలుష్యాన్ని, భూసార క్షీణతను అరికట్టేందుకు, వాతావరణ మార్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు గాంధీ భావాలు, ఆచరణలు మనకు ఎంతైనా తోడ్పడగలవు. గాంధీ స్వరాజ్‌కు మూడో మూల స్తంభం 'హిందూ––ముస్లిం ఐక్యత'. జాతి నిర్మాణంలో మత సామరస్యం ప్రాధాన్యాన్ని ఆయన దక్షిణాఫ్రికాలో తన జీవితానుభవాల నుంచి గ్రహించారు. బొంబాయిలోనే న్యాయవాదిగా గాంధీ రాణించి ఉంటే ఆయన క్లయింట్‌లు, స్నేహితులు దాదాపుగా అందరూ హిందువులు అయివుండేవారు. అయితే బొంబాయిలోను, రాజ్‌కోట్‌లోను న్యాయవాదిగా ఆయన విఫలమయ్యారు. గుజరాతీ ముస్లిం వ్యాపారస్థుల మధ్య వివాదాన్ని పరిష్కరించేందుకు ఆయన దక్షిణాఫ్రికాలోని దర్బన్ నగరానికి వెళ్లారు. అక్కడ ఆయన ఒక సాంఘిక సేవాకర్తగా పరిణమించారు. ప్రవాస భారతీయుల సమస్యల పరిష్కారానికి ఆయన విశేష కృషి చేశారు. ఈ కృషిలో పార్సీలు, ముస్లింలు, తమిళులు ఆయనకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించారు. దృఢమైన జాతీయవాదాన్ని అభివృద్ధిపరచడంలో మతపరమైన, భాషాపరమైన బహుళత్వాన్ని గౌరవించడం ఎంత ముఖ్యమో గాంధీ తెలుసుకున్నారు. 1908లో జోహాన్స్‌బర్గ్ జైలులో ఉన్న సమయంలో ఆయన ఇలా రాశారు: 'దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న భారతీయులలో హిందువులు, ముస్లింలు, పార్సీలు, క్రైస్తవులు, బెంగాలీలు, గుజరాతీలు, పంజాబీలు అనే తరతమ తేడాలు లేవు. మేమందరమూ భారతీయులమే.

# గెలుపు, ఓటములను సమానంగా భావించాలి -బిసి ఇందిరా





**బనగానపల్లె , అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా భావించాలని టిడిపి నియోజకవర్గ నాయకురాలు బిసి ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను బీసీ ఇందిరా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. ఓడిపోతే కుంగిపోకుండా నేటి ఓటమిని రేపటి గెలుపుకు నాందిగా స్వీకరించాలన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతత ,శారీరకదారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంచుతాయన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా స్నేహపూర్వక వాతావరణంలో ప్రశాంతంగా క్రీడాలను ఆడుకోవాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానాన్ని త్వరలోనే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని, నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను కూడా పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, బనగానపల్లెలో క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, యాగంటి దేవస్థానం పాలక మండలి సభ్యులు పి శ్రీరాములు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలి- సిపిఐ






**బనగానపల్లె, అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ను వెంటనే తొలగించాలని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య డిమాండ్ చేశారు శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ విగ్రహం ముందు ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ను తొలగించాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు నల్ల కండువాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉండటం ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరమన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి పలు అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై సమగ్రంగా సమీక్ష జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో జరిగిన మార్పులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వామపక్ష పార్టీలు చేపడుతున్న ఉద్యమాలకు ప్రజాస్వామ్యవాదులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, నాయకులు సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, కొత్తూరు సుబ్బరాజు, గోవిందు, మున్ని, మహిళలు పాల్గొన్నారు.

# సంజామలను కరువు మండలంగా ప్రకటించాలి

**– జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి డిమాండ్**



**బనగానపల్లె, అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

ఈ ఏడాది ఎల్నినో తో తీవ్ర కరువు ప్రభావం ఏర్పడినప్పటికీ కూటమి ప్రభుత్వం సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం పట్ల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తాజాగా ప్రభుత్వం నంద్యాల జిల్లాలో కరువు మండలాలను ప్రకటించింది. ఈ జాబితాలో మండలం పేరు లేకపోవడంతో రైతులు ఆందోళన ఈ సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులు లేని కారణంగా మండలంలో సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారని, పశువులకు తాగునీరు, మేత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం స్పందించి సంజామలను తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. కరువు నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైతే రైతులతో కలిసి ఆందోళనలను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించాలని, సంజామల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు తగిన నష్టపరిహారం అందించాలని మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.

# ఘనంగా లియాఫీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ఆవరణలో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆత్మకూరు అసోసియేషన్ అధ్యక్షులు స్వామిదాసు కార్యదర్శి సాయిబాబుల ఆధ్వర్యంలో లియాఫీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు లియాఫీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ జయసింహ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అనంతరం వారి చేతుల మీదుగా కేకును కట్ చేశారు ఈ సందర్భంగా లియాపి సౌత్ సెంట్రల్ జోన్ ఏజెంట్స్ కార్యవర్గ సభ్యులు అబ్దుల్ కరీం మాట్లాడుతూ 1964 అక్టోబర్ రెండున లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ అసోసియేషన్ ఏర్పడిందని అప్పటినుండి ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి లియాఫీ కృషి చేస్తుందన్నారు. అనంతరం ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు స్వామిదాసు సాయిబాబులు మాట్లాడుతూ ఒకవైపు ఎల్ఐసి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తూ పాలసీదారులకు విశేష సేవలు అందిస్తుందని అన్నారు పాలసీదారులకు కేంద్ర ప్రభుత్వం విధించే జీఎస్టీ ని తొలగించడంలో లియాఫీ అలుపెరుగని పోరాటం చేసిందన్నారు తద్వారా జీఎస్టీ ని తొలగించడం జరిగిందన్నారు అలాగే ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ పెన్షన్స్ కీము గ్రాడ్యుటి టర్మ్ ఇన్సూరెన్స్ పెంపు ఎడ్యుకేషన్లోనూ మెడికల్ లైన్ ఏజెంట్ల కుటుంబ సభ్యులతో సహా 5 లక్షల వరకు ఏజెంట్ల స్థాయిని బట్టి సంస్థ అందించేలా కృషి చేసిన ఘనత లీఆఫికే దక్కిందన్నారు అనంతరం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ జయసింహ ఆధ్వర్యంలో గాంధీ కామ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ముందుగా వారి చిత్రపటాలకి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో డివోల సంఘం నాయకులు జయసింహ ఐసీఈయు అధ్యక్షులు విజయకుమార్ నాగన్న లియాఫీ డివిజన్ నాయకులు లక్ష్మిరెడ్డి వరాలరహంతుల్లా ట్రెజరర్ రాంబాబు సీనియర్ ఏజెంట్లు నాగలక్ష్మ య వెంకటరమణ మల్లయ్య అబ్రహం ఆత్మకూరు నందికొట్కూరు ఏజెంట్లు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A9153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# ఘనంగా ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**బనగానపల్లె, అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

పట్టణంలోని ఎల్ఐసి ఆఫీసులో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ఎల్ఐసి ఆఫీసులో బనగానపల్లె ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్, ఏబీఎం రాజేష్, డెవలప్మెంట్ ఆఫీసర్ రాజు, హెచ్ జి ఏ నాగేశ్వరరావు, ఎల్ఐసి ఏజెంట్ల గౌరవ అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డిలు కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) ద్వారా ఏజెంట్ల సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఏజెంట్లు కలిసికట్టుగా ఉండాలని, ఏజెంట్లకు ఏ సమస్య వచ్చినా లియాఫీ ద్వారా చర్చించుకోవాలన్నారు. 14లక్షల మంది ఏజెంట్లు ఉన్నారని తెలిపారు. సీనియర్ ఏజెంట్లు రామ సుబ్బారెడ్డి, గులాం హుస్సేన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు క్రిష్ణయ్య, సెక్రటరీ సురేంద్ర, డివిజనల్ జాయింట్ సెక్రటరీ అబ్దుల్ హుస్సేన్, వెంకటరామిరెడ్డి, పరంధాముడు, మహేశ్వరయ్య, జయరాజు, సుంకన్న, రహంతుల్లా, రాముడు, సుధాకర్, ఆఫీసు సిబ్బందులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**- రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ కార్యదర్శి మోమిన్ మునీర్ భాష**



**ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ కార్యదర్శి మోమిన్ మునీర్ భాష ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యము, అహింస, స్వచ్ఛత మార్గాలు సదా అనుసరణీయం ఆయన ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, స్వచ్ఛతను పెంపొద్దిదాంఅని అన్నారు. ఆయన ఆచరించిన సత్యం, అహింస సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికీ ఆదర్శనీయమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నూరహమ్మద్ (లాలు) ఆత్మకూర్ వైసిపి మైనార్టీ నాయకులు మోమిన్ నజముద్దీన్, ఎం. ఇబ్రహీం, టైగర్ బాబు, మారుస ముర్తుజా, ముసలముడుగు రసూల్, మోమిన్ షరీఫ్, పటాన్ ఖాజావలి, యునుస్, మోమిన్ హుస్సేన్, సీనియర్ సిటిజెన్లు ఎన్ఎస్,అసదుల్లా,మోమిన్ ఇస్సునూరహమ్మద్ మరియుయువకులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో రైతులకు అధిక లాభాలు

**- ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దీన్**



**ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాయలసీమ-హార్టికల్చర్ హబ్"ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో "ఆత్మకూర్ హార్టికల్చర్ క్లస్టర్-సమగ్ర అభివృద్ధి ప్రణాళిక" అను రైతు అవగాహన సదస్సు హార్టికల్చర్ అధికారి చందన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, సింగిల్ విండో చైర్మన్ ఎ.షహబుద్దీన్. హాజరయ్యా అనంతరం ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడుతూ రైతులు ఉద్యాన పంటలకు అలవాటు పడితే సబ్సిడీలతో పాటు అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. మన భవిష్యత్తు నాయకులు ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా రాయలసీమ రైతుల ఇబ్బందులను గ్రహించి ఇచ్చిన మాట ప్రకారం గాంధీ జయంతి నాడు రాయలసీమ-హార్టికల్చర్ హబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ చేతుల మీదుగా ప్రారంభించడము చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా ఆత్మకూరు వ్యవసాయ శాఖ డివిజన్ ఏ.డి. హేమలత మాట్లాడుతూ ఎల్లీ నో ప్రభావం వలన రబి పంటలు పండించే రైతులు క్రాప్ హాలిడే ప్రకటించాలని లేని పక్షంలో అవకాశం ఉన్నచోట నీటి సామర్థ్యం బట్టి పంటలు సాగు చేయాలన్నారు. మన భవిష్యత్తు కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టే నీరు చెట్టు కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. హార్టికల్చర్ అధికారి చందన మాట్లాడుతూ ఉద్యాన పంటల వలన రైతులకు వచ్చే సబ్సిడీ ల గురించి, పంట లాభాలు మరియు ఎగుమతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఏఓ, అమీరున్నిసా ,రైతు సంఘం నాయకులు అష్రఫ్ అలీ, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబి, వ్యవసాయ శాఖ మరియు హార్టికల్చర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషన్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి. సిపిఐ





**- భారత ప్రధాన న్యాయమూర్తిని కమిటీ నుండి తప్పించడం సరికాదు**
**- సిపిఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం**
**- ఆత్మకూరు సిపిఐ తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్**

**ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

పట్టణంలోగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, ఏఐటీయూసీ ఆత్మకూరు తాలూకా కార్యదర్శి షేక్ దూద్ పీర్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘానికి అత్యున్నత స్వతంత్రత కల్పించబడిందని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ హయాంలో ఆ స్వతంత్రత తీవ్ర ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధంగా, భారత ప్రధాన న్యాయమూర్తి ని ఎంపిక కమిటీ నుండి తప్పించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ప్రక్రియ ద్వారానే ఆయన నియామకం జరిగిందని, ఇది మొదటి నుంచీ వివాదాస్పదంగా ఉందన్నారు. గతంలో ఐఏఎస్ అధికారిగా ఉన్నప్పుడే జ్ఞానేశ్ కుమార్ బీజేపీ అభ్యర్థులను ప్రోత్సహించారని మాజీ ఉన్నతాధికారులు ఆరోపించారని, నేడు ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను బీజేపీ నాయకులు సమర్థించడం చూస్తుంటే ఈ వ్యవస్థ అధికార పక్షానికి కొమ్ముకాస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయని విమర్శించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల అన్ని పార్టీలకు లభించాల్సిన 'సమాన అవకాశాల దెబ్బతింటాయని ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్ పాలకపక్షానికి కాకుండా రాజ్యాంగానికి మాత్రమే జవాబుదారీగా ఉండాలని, ప్రజాస్వామ్యానికి కాపలాదారుగా నిలవాల్సిన ఎన్నికల సంఘం అధికార వ్యవస్థకు అనుకూలంగా మారకూడదని హితవు పలికారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సిపిఐ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ షేర్ అలీ, కేజీ రోడ్డు హమాలీ వర్కర్స్ నాయకులు లల్లు, చాంద్ బాషా, సయ్యద్, షేక్, షా షబ్బీర్, అలీ షేర్, పుల్లయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు మూర్తుజాబీ, నాయకురాళ్లు మౌలాబీ, నాగశేషమ్మ, లచ్చుమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు జములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి. పై చర్యలు తీసుకోవాలి




**బనగానపల్లె , అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

ఆత్మకూరు డి.ఎస్.పి పై చర్యలు తీసుకోవాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మాట్లాడుతూ కొత్తపల్లి మండలం లింగాపురం గ్రామానికి చెందిన సురేష్ పై ఆత్మకూరు డిఎస్పి అనుచిత వ్యాఖ్యలు చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం దారుణమన్నారు. చంపుతానని బెదిరించే రీతిలో మాట్లాడడం సమంజసం కాదన్నారు. డిఎస్పి పై తక్షణ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఎస్పి పై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు .కేసులో న్యాయం జరగాలంటే డిఎస్పి ని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బి మద్దిలేటి, రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, బీఎస్పీ పార్టీ బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు జి చిన్నయ్య, మాల మహానాడు నంద్యాల ఉపాధ్యక్షులు పలుకూరి సత్యం, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బీరవోలు సుబ్బరాయుడు,నియోజకవర్గం అధ్యక్షుడు చెరువు పల్లె దాసరి బాబు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు శ్రీరాముల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జెండా దిమ్మెలను ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్**






**బనగానపల్లె, అక్టోబర్ 2 వార్త సాక్ష్యం**

బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సూచన మేరకు స్థానిక సంజామల మండలం గిద్దలూరు గ్రామంలో బిజెపి జెండాలను ఏర్పాటు చేసిన దిమ్మెల ను ధ్వంసం అయిన వాటిని బిజెపి నాయకులు కార్యకర్తల తో కలిసి పరిశీలించడం జరిగింది, ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిని శిక్షించాలి అని సంజామల ఎస్పై కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లింగన్న, సంజామల మండల అధ్యక్షులు చిన్న పెద్దన్న, కొలిమిగుండ్ల బనగానపల్లి అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు రామసుబ్బయ్య యాదగిరి హరికృష్ణ గౌడ్ సంజామల మండలం ఉపాధ్యక్షుడు కాటసాని పరమేశ్వర్ రెడ్డి మరియు ఆయా మండలాల నుండి వచ్చిన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం



**బనగానపల్లె, అక్టోబర్ 2, పల్లెవెలుగు**

మండలంలోని నందవరంశ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి అదే గ్రామానికి చెందిన కీ"శే" ఉలవపల్లె కొండారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి భాగ్యమ్మ , వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,116/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి.నాగార్జున రెడ్డిల సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు శుక్రవారం అందచేశారు.

## సమస్యలను పరిష్కరించాలని మహాత్మా గాంధీకి వీఆర్ఏల వినతిపత్రం



బనగానపల్లె, అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడం లేదని, తమ సమస్యలను పరిష్కరించమని వీఆర్ఏలు మహాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు వీఆర్ఏలు నిరసన తెలిపే మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వీఆర్ఏ సంఘం మండల అధ్యక్షులు తలారి బాలుడు, నాయకులు కే. హరిబాబు, తలారి శ్రీనివాసులు,తలారి ప్రసాద్,తలారి మల్లేష్, తలారి మధుశంకర్, లక్ష్మీకాంత్ శర్మ, రవి, మనోహర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



బనగానపల్లె, అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

మండలంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణరెడ్డి, వీఆర్వోలు శివరామయ్య, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీడీవో నాగరాజు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆర్యవైశ్య సంఘం నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గ్రామాభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాం.



వార్త సాక్ష్యం అక్టోబర్ 2– వెలుగోడు:

వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని గ్రామ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ తెలిపారు. వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ స్వాతి ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలు మరియు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ స్వచ్ఛ రథము ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించి వారికి కావలసిన వస్తువులను అందిస్తున్నామని తెలిపారు. వర్మి కంపోస్టు తయారీ కేంద్రం కూడా త్వరలో పూర్తిచేసి రైతులకు సేంద్రియ ఎరువును అందిస్తామని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి అరుగుల వరకు ప్రత్యేక డ్రైనేజీ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారుచేసామని,త్వరలో నిర్మిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జైఈశ్వరమ్మ ,విభిరామ్ జి ఏపీవో నాగజ్యోతి , టీడీపీ నాయకులు ఖలీల్ , హీదాయత్, జనసేన శాలు అధికారులు మరియు సచివాల సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు నాయకులు,ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పి ఆర్ టి యు ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- కొత్త రాష్ట్రపతి ఉత్తర్వులతో సర్వీస్ రూల్స్ సమస్యకు పరిష్కార మార్గం సుగమం
- ఎమ్మెల్సీ డా. గాదె శ్రీనివాసులు నాయుడు
- దశలవారీగా ఆర్థిక బకాయిల చెల్లింపునకు కృషి చేస్తాం
- 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు మార్గదర్శకాల విడుదలకు కృషి చేస్తా
- పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఎం. కృష్ణయ్య





నంద్యాల, అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ నాయకులతో పాటు రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కలిపి సుమారు 100 మందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ డా.గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ, నూతన రాష్ట్రపతి ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యకు పరిష్కార మార్గం సుగమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను నియమించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిలను దశలవారీగా చెల్లించే దిశగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల్లో అహింస, సత్యం, ధర్మం, స్వచ్ఛత, శ్రమ గౌరవం, పని ఆధారిత విద్య, సామాజిక సేవా భావాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయులు టెట్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. స్పెషల్ టెట్‌లో ఉపాధ్యాయులు ఉత్తీర్ణులయ్యేలా ప్రభుత్వంతో చర్చించి కృషి చేస్తామని పేర్కొన్నారు. 2027 జనవరి నాటికి సంక్రాంతి కానుకగా ఐఆర్ సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు అవసరమైన మార్గదర్శకాల విడుదల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.ఎం. గిరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి. కరుణానిధి మూర్తి, నంద్యాల, ఆత్మకూరు, డోన్ డివిజన్ల ఉప విద్యాధికారులు డి.టి. శంకరప్రసాద్, ఎస్. వెంకటరామిరెడ్డి, పి ఆర్ టి యు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై. రాంపక్కి రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. కృష్ణారెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు బి. విశ్వనాథ్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఉపాధ్యాయుల సమస్యలు, సంఘటనా బలోపేతం, విద్యా రంగ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు,జిల్లా గౌరవ అధ్యక్షుడు



ఎస్.భార్గవ రామయ్య, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, విజయరావు, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు జగన్మోహన్ రెడ్డి, ప్రసన్న కుమార్, హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, పి ఆర్ టి యు నాయకులు రమణయ్య, నూర్ మొహమ్మద్, హనుమంతు, జె.సి. నరసింహులు, జగదీశ్ బాబు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల సేవలను, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల ప్రతిభను గుర్తించి ఘనంగా సత్కరించడం ద్వారా ఈ ఆత్మీయ అభినందన సభ ఉపాధ్యాయ లోకంలో ఆనందోత్సాహాలను నింపింది.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వేదాంతు లెర్నింగ్ సెంటర్

- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి రెవల్యూషనరీ స్టూడెంట్ ఫోరమ్ సంఘాల డిమాండ్



కర్నూలు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

కర్నూలు నగరంలో ఉన్న వేదాంత లేర్నింగ్ సెంటర్ కు ఎటువంటి పర్మిషన్ రికగ్నైజేషన్ లేకుండా ఇంటర్ కాలేజీ నడుపుతూ 15 మంది విద్యార్థుల ప్రాణాల తో చెలగాటమాడుతున్నారని, పీ డి ఎస్ యు (విజృంభన) జిల్లా ప్రధాన కార్యదర్శి కే. ఆది ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేటూరి రంగస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా గుర్తింపు రాకపోయినా లెర్నింగ్ సెంటర్ అనే పేరుతో వేదాంతు జూనియర్ కాలేజ్ నడిపిస్తున్నారని వారు అన్నారు కాలేజీ కి ఎటువంటి పర్మిషన్ లేకుండా నడుపుతూ మెస్ డైనింగ్ హాస్టల్ ఉన్నట్టు ఆర్భాటపు ప్రచారాలు చేస్తూ విద్యార్థులను కాలేజీలో చేర్చుకొని వేరే కాలేజీ పర్మిషన్ తో అడ్మిషన్లు చేసుకుని కాలేజీ నడుపుతుంటే ఆర్ఐవో చూసి చూడనట్లుగా వ్యవహరించడం చాలా సిగ్గుచేటు అని వారన్నారు ఈ విద్యా సంవత్సరంలో కొత్త విద్యా సంస్థలు ఎటువంటి రికగ్నేషన్ లేకుండా నడుపుతున్న ఆర్ ఐ ఓ, నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు ఇది ముమ్మాటికి ఆర్ఐఓ తప్పిదమే ఓరకంగా ఇలాంటి కోచింగ్ సెంటర్లు ఉ జూనియర్ కాలేజ్ లపై చర్యలు తీసుకోకుండా విద్యార్థుల అస్వస్థతకు ఆర్ఐఓ గారే కారణం అని వారన్నారు పర్మిషన్ లేని జూనియర్ కాలేజీలో కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చెప్పడతామని వారు తెలియజేశారు వెంటనే వేదాంతు లేర్నింగ్ సెంటర్ నిర్వాహకుడు పై కేసు నమోదు చేసి క్యాటరింగ్ సెంటర్ గుర్తింపును ఫుడ్ సేఫ్టీ అధికారులు రద్దు చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి – సిఐటియు



ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఎ.పీ. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మంజుల అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు 2019 నుండి వేతనాలు పెరగలేదన్నారు. ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. అంగన్వాడీలకు రకరకాల యాప్‌లు తెచ్చి పని భారం పెంచారు. ఈ కాలంలో వేతనాలు పెంచాలని చేసిన అనేక పోరాటాల ఫలితంగానే 2024 జూలై నెలలో వేతనాలు పెంచుతామని మినిట్స్ కాపీ ఇచ్చారన్నారు. 2026 మార్చి 2 ఆందోళన తరువాత మార్చి 10వ తేదీన ఐసిడిఎస్ మంత్రివర్యులు అంగన్వాడీ యూనియన్ నాయకులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరలోనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. కాని ప్రభుత్వం నేటికీ పట్టించుకోలేదు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులందరికీ పిఆర్సి వేస్తామని ప్రకటన చేశారు. కావున అంగన్వాడీలకు వెంటనే కనీస వేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్స్ గైడ్‌లైన్స్ ఇచ్చిన జీవోను సవరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా మార్చు చేయాలి. 1972 పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలి. నవచేతన యాప్, ఐవిఆర్ కాల్స్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు సద్దాం, ఉపాధ్యక్షులు రజాక్, భాస్కర్, ఎ.పీ. అంగన్వాడీ వర్కర్స్ ఉ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, విజయలక్ష్మి, ప్రియాంక, రమాదేవి, ఖాదార్ బి, లక్ష్మి, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అమ్మవార్ల ఊయలసేవ



శ్రీశైల దేవస్థానం అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

లోకకల్యాణం కోసం దేవస్థానం ఈరోజు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామి అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR


# ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు
- ఆత్మకూరు డీఎస్పీ ఆర్. రామాంజి నాయక్

ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

దేశం కోసం అలుపెరగని పోరాటం చేసి సత్యాగ్రహంతో ఎన్నో విజయాలు సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి కార్యాలయంలో డీఎస్పీ ఆర్. రామంజి నాయక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. దేశంలో గాంధీజీ కళలు కన్నా గ్రామ గ్రామ స్వరాజ్యాలు రోజురోజు అభివృద్ధి చెందుతున్నాయని గుర్తు చేశారు మహాత్మా గాంధీ హయంలో దేశం కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఉందని కొనియాడారు ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా పండగల జరుపుకుంటారని వివరించారు ఈ కార్యక్రమంలో పాములపాడు ఏఎస్ఐ షేక్ నూర్ అహ్మద్, పోలీస్ సిబ్బంది



అమర్, హోంగార్డు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు







శ్రీశైల దేవస్థానం అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధనలో) చిగురు ట్రస్ట్, బెంగుళూరు, కర్ణాటక వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈరోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించ బడుతున్నది. ఈ కార్యక్రమములో వ జయజయ శంభో, సాంబశివ, శంకరా భరణం, శివాష్టకం, తదితర గీతాలకు, అష్టకాలకు తేజశ్విని, నవ్య, మాధవిలత, వైష్ణవి, తేజశ్రీ, రక్షిత, ప్రియదర్శిని, శివాని తదితరులు నృత్యప్రదర్శన చేయను న్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి.

# ఆత్మకూరులో ఆర్గానిక్ నిత్యవసరాల సరుకుల స్టోర్ ప్రారంభం





- 280 రకాల నిత్యవసర సరుకులు అమ్మకానికి సిద్ధం
- సహజ సిద్ధంగా పండిన నిత్యవసర సరుకులు అందుబాటులోకి
- ప్రజల ఆరోగ్య జాగ్రత్తలను దృష్టిలో ఉంచుకొని ఆర్గానిక్ తో పండిన సరుకులు
- 24/7 బజార్ యాప్ సీఈవో ప్రవీణ్ కుమార్
- ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బీపీ షుగర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఆర్గానిక్ సరుకులు
- ఆల్ ఇండియా ప్రముఖ బిజినెస్ వ్యాపారవేత జెడ్డు శ్రీనివాసరెడ్డి

ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

ఆత్మకూరు ప్రాంత ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలను దృష్టిలో ఉంచుకొని ప్రకృతితో పండించిన నిత్యవసర వస్తువులను ప్రజలకు సరఫరా చేసేందుకు 24/7 బజార్ ఆధ్వర్యంలో నూతన జనరల్ స్టోర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కంపెనీ సీఈవో ప్రవీణ్ కుమార్, ఆల్ ఇండియా బిజినెస్ ప్రముఖ వ్యాపారవేత జెడ్డు శ్రీనివాసరెడ్డి, కాశిపోయిన రవిశంకర్ లు అన్నారు శుక్రవారం పట్టణంలోని ఏకలవ్య నగర్ లో 24/7 బజార్ స్టోర్ ను ప్రారంభించారు ముందుగా కంపెనీ సీఈఓ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు ప్రముఖ బిజినెస్ వ్యాపారవేత్తలు మాట్లాడుతూ ఎటువంటి పురుగుమందులు, పిచ్చికారీ చేయకుండా, క్రిమి సంహారక మందులు వాడకుండా ఆర్గానిక్ ఎరువులతో తయారుచేసిన నిత్యవసర సరుకులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు నేటి నుంచి ఈ స్టోర్ లో ప్రజలకు కావాల్సిన నిత్యవసర సరుకులు అన్ని రకాలు అందుబాటులో ఉంటాయని వివరించారు కుటుంబానికి కావలసిన ప్రతి వస్తువు ఈ స్టోర్ లో దొరుకుతుందని వివరించారు దాదాపు 280 రకాల నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచామని తెలియజేశారు ఈ అవకాశాన్ని ఆత్మకూరు ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని 24/7 బజార్ యాప్ కంపెనీ సీఈవోలు ఆల్ ఇండియా ప్రముఖ బిజినెస్ వ్యాపారవేతలు మీడియా ద్వారా గ్రామీణ ప్రాంత పట్టణ ప్రజలకు తెలియజేశారు.

# గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- రాంపూర్ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్

అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సేవలు,స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సత్యం, అహింస, శాంతి, సోదరభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ ముందుకు సాగడమే గాంధీజీకి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా VB-G RAMG, జల్ జీవన్ మిషన్ పనులపై రాంపూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,గ్రామ కార్యదర్శి



రవీందర్,వార్డు సభ్యులు దొరిబాయి లాలమ్మ-జంగయ్య,కాకి రాము, తిక్కల జంగయ్య,పబ్బ రమేష్, చంద్రకళ సుధాకర్,మత్స్యకార సొసైటీ జనరల్ సెక్రటరీ చిల్కం శేఖర్,మాజీ సర్పంచ్ మనమ్మ-యాదయ్య,మాజీ ఎంపీటీసీ కటికల భీమమ్మ-యాదయ్య, జర్నలిస్టు మీసాల మహేష్,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,నాయకులు షర్ఫుద్దీన్, విజయ్ కుమార్, రొయ్యల మహేష్, పాండు రెడ్డి,అంజన్ రెడ్డి,బండారు వెంకటేష్,బి ఎల్ ఓ మద్ది కృష్ణారెడ్డి, హరికృష్ణ, శ్రీను,రోయ్యల రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవం



బనగానపల్లె, అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.వి.నాగార్జున రెడ్డిల ఆధ్వర్యంలో పల్లకి సేవ మహోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## స్వరాజ్యం కోసం పోరాడిన గాంధీజీ .

- గాంధీ పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు.



వార్త సాక్ష్యం అక్టోబర్ 2- వెలుగోడు:

గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని నాయకులు పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా వెలుగోడు పట్టణం లోని గాంధీ నగర్ నందుగల గాంధీ విగ్రహానికి విద్యుత్ శాఖ విద్యుత్ ఏఈ రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటాలు , గ్రామ స్వరాజ్యం కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని దేశం కొరకు పాటుపడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సంజీవరాయ ప్రసాద్ ,బలుసా రాము, మీసేవ నాగరాజు, ఎస్ డి పి ఐ నాయకులు ఆరిఫ్ హుసేన్ , మైయిన్ , ఇమ్రాన్ , యంగ్ డెమాక్రటిక్ రాష్ట్ర సహాయ కన్వీనర్ ఇంతియాజ్ , కౌశిక్ సాహెల్, జనసేన పార్టీ నాయకులు షాలు భాష , తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే స్వచ్ఛత అవార్డు: డాక్టర్ రాయుడు

- ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా పంపిణీ



ఆత్మకూరు అక్టోబర్ 2 వార్త సాక్ష్యం

గాంధీ జయంతి వేడుకల సందర్భంగా నంద్యాల జిల్లాలో నిర్వహించిన జిల్లా స్వచ్ఛ ఆంధ్ర సేవ అవార్డ్స్ కార్యక్రమంలో ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి స్వచ్ఛత అవార్డు లభించింది. ఈ అవార్డును శుక్రవారం ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా వైద్యాధికారి డాక్టర్ రాయుడు అందుకున్నారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయుడు మాట్లాడుతూ, ఈ అవార్డు తన ఒక్కరి కృషికి దక్కినది కాదని, ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, తోపాటు ,శానిటేషన్ వర్కర్ల సమిష్టి కృషి, సహకారం వల్లే ఈ గుర్తింపు లభించిందని అన్నారు.ఆసుపత్రి పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు ఆసుపత్రి సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులోనూ పరిశుభ్రతకు ప్రాధాన్య తనిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్ రాయుడు తెలియజేశారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A9153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# బిజినెస్

## సెప్టెంబరులో 'ఆటో' జోష్



గడచిన సెప్టెంబరు నెలలో ఆటోమొబైల్ కంపెనీల అమ్మకాల్లో జోరు కొనసాగింది. దేశీయ మార్కెట్లో ప్రయాణికుల వాహనాల (పీవీ) అమ్మకాలు 21 శాతం వృద్ధి చెంది 4.60 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. అన్ని ప్రధాన కార్ల కంపెనీల అమ్మకాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. గత ఏడాది ఇదే నెలలో విక్రయాలు 3.78 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. అక్టోబరులో పండగల సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కార్ల కంపెనీలు డీలర్లకు సరఫరాలను పెంచాయి. సెప్టెంబరులో దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ అమ్మకాలు 37 శాతం పెరిగి 1,81,838 యూనిట్లకు చేరాయి. టాటా మోటార్స్ పీవీ అమ్మకాలు 15 శాతం పెరిగి 68,810 యూనిట్లకు చేరాయి. 64,092 యూనిట్ల అమ్మకాలతో ఎం అండ్ ఎం 14 శాతం వృద్ధిని నమోదు చేసింది. హ్యుండయ్ దేశీయ అమ్మకాలు 10.9 శాతం పెరిగి 57,166 యూనిట్లకు చేరాయి. కాగా నవరాత్రుల నుంచి దీపావళి వరకు వాహనాలకు బాగా డిమాండ్ ఉంటుందని పరిశ్రమ భావిస్తోంది.

## విద్యుత్ వాహన విక్రయాల్లో మహీంద్రా కీలక మైలురాయి.. అమ్మకాలు లక్ష దాటేశాయ్!




ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో మహీంద్రా అండ్ మహీంద్రా కీలక మైలురాయిని అందుకుంది. కంపెనీ బోర్న్ ఎలక్ట్రిక్ (బీఈ) శ్రేణి ఎస్‌యూవీల అమ్మకాలు లక్ష యూనిట్లు దాటాయి. కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ఈ విషయాన్ని 'ఎక్స్'లో వెల్లడించారు. మొదటి ఈవీ ఎస్‌యూవీలైన బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ బుకింగ్స్‌ను 2025 ఫిబ్రవరిలో ప్రారంభించిన తర్వాత రెండేళ్లు కూడా పూర్తికాక ముందే ఈ స్థాయికి చేరడం విశేషం. బుకింగ్స్ తొలిరోజే మహీంద్రాకు 30,179 రిజర్వేషన్లు వచ్చాయి. వీటిన్నంటి ఎక్స్‌షోరూమ్ విలువ రూ.8,472 కోట్లుగా ఉంది. ఇందులో ఎక్స్ఈవీ 9ఈ వాటా 56 శాతం. అలాగే 73 శాతం మంది కస్టమర్లు టాప్ వేరియంట్ ప్యాక్ త్రీని ఎంచుకున్నారు. 2025 మార్చి 20న కస్టమర్ డెలివరీలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 9 నాటికి 3,000 కుపైగా వాహనాలను అందించారు. నవంబర్ 2025 నాటికి బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ఎస్‌యూవీలు 30 వేలకుపైగా భారత రోడ్లపైకి వచ్చాయి. అదే సమయంలో మరింత అందుబాటు ధరలో ఎక్స్ఈవీ 9ఎస్‌ను తీసుకొచ్చారు. దీని డెలివరీలు 2026 జనవరిలో ప్రారంభమయ్యాయి. 2026 ఏప్రిల్ చివరి నాటికి బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ, ఎక్స్ఈవీ 9ఎస్ కలిపి 65,615 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. ఇందులో ఎక్స్ఈవీ 9ఈ 34,369 యూనిట్లతో ముందుంది. బీఈ 6 20,108 యూనిట్లు, ఎక్స్ఈవీ 9ఎస్ 11,138 యూనిట్ల అమ్మకాలు సాధించాయి. ఆ తర్వాత కూడా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలకు డిమాండ్ కొనసాగింది. 2026 ఆగస్టులో ఎక్స్ఈవీ 9ఎస్ విక్రయాలు 4,508 యూనిట్లకు చేరాయి. ఈవీ అమ్మకాల జోరుతో మహీంద్రా మొత్తం ఎస్‌యూవీ విక్రయాలు కూడా పెరిగాయి. 2026 సెప్టెంబర్‌లో కంపెనీ మొత్తం ఆటో అమ్మకాలు 1,14,874 యూనిట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 15 శాతం వృద్ధి నమోదైంది. దేశీయ ఎస్‌యూవీ అమ్మకాలు 64,092 యూనిట్లకు చేరి 14 శాతం పెరిగాయి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 1,83,397 యూనిట్లకు చేరి 26 శాతం వృద్ధి సాధించాయి.

## జీఎస్టీ వసూళ్ల జోరు




సెప్టెంబరు నెలలో స్థూల జీఎస్టీ వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 14.7్న పెరిగి రూ.2.03 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దేశీయంగా వినియోగం మరింత పుంజుకోవడంతో పాటు దిగుమతులపై పన్ను రాబడిలో బలమైన వృద్ధి ఇందుకు ప్రధానంగా దోహదపడ్డాయి. కేంద్ర ఆర్థిక శాఖ గురువారం విడుదల చేసిన డేటా ప్రకారం.. సెప్టెంబరులో దేశీయంగా ఆర్థిక కార్యకలాపాల నుంచి స్థూల జీఎస్టీ వసూళ్లు 10.1్న పెరుగుదలతో రూ.1.38 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతులపై జీఎస్టీ ఆదాయం 26్న వృద్ధి చెంది రూ.65,525 కోట్లుగా నమోదైంది. అంతర్జాతీయ ప్రతికూలతల్లోనూ దేశీయంగా వినియోగం చురుకుగా సాగుతుందనడానికిది సంకేతమని ఈవై ఇండియా ట్యాక్స్ పార్ట్‌నర్ సౌరభ్ అగర్వాల్ అన్నారు. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం రూ.2 లక్షల కోట్ల మైలురాయిని దాడటం ఇది మూడోసారి. ఈ ఏప్రిల్‌లో ఆల్‌టైం రికార్డు గరిష్ఠ స్థాయి రూ.2.43 లక్షల కోట్లు, జూలైలో రూ.2.11 లక్షల కోట్లుగా నమోదైంది.

**-నికర జీఎస్టీ ఆదాయం రూ.1.76 లక్షల కోట్లు**

గత నెలలో జీఎ?సటీ రిఫండ్లు వార్షిక ప్రాతిపదికన 3్న తగ్గి రూ.27,001 కోట్లకు పరిమితమయ్యాయి. రిఫండ్లు మినహాయించగా నికర జీఎ?సటీ ఆదాయం రూ.1.76 లక్షల కోట్లు నమోదైంది. 2025 సెప్టెంబరులో నమోదైన రూ.1.49 లక్షల కోట్లతో పోలిస్తే 18.1్న అధికం.

**-ప్రథమార్ధం వసూళ్లు రూ.12.46 లక్షల కోట్లు**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో సెప్టెంబరుతో ముగిసిన ప్రథమార్ధానికి స్థూల జీఎస్టీ వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 11.6 శాతం వృద్ధితో రూ.12.46 లక్షల కోట్లకు చేరాయి. నికర వసూళ్లు 10.4 శాతం పెరుగుదలతో రూ.10.66 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

**-తెలంగాణ జీఎస్టీ ఆదాయంలో 18% వృద్ధి**

సెప్టెంబరులో తెలంగాణ జీఎస్టీ ఆదాయం రూ.5,327 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబరు రాబడి రూ.4,512 కోట్లతో పోలిస్తే 18్న వృద్ధి నమోదైంది.

# స్పోర్ట్స్

## ఆసియా క్రీడల్లో భారత్ కు మరో స్వర్ణం

## 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మహిళల హాకీ టీమ్




భారత మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. ఏళ్ల తరబడి ఊరిస్తున్న ఆసియా గేమ్స్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ శుక్రవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంతో భారత క్రీడా ప్రపంచంలో సంబరాలు అంబరాన్నంటాయి. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు 1-0 తేడాతో చైనాపై గెలుపొందింది. ఆట తొలి క్వార్టర్‌లోనే లాల్‌రెమ్‌సియామి హ్మార్జోతే అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత చైనా గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, భారత రక్షణ శ్రేణి గోడలా నిలిచింది. ముఖ్యంగా, గోల్ కీపర్ సవితా పూనియా ఒక కీలకమైన పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. చివరి నిమిషం వరకు ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత అమ్మాయిలు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. భారత మహిళల హాకీ జట్టుకు ఆసియా క్రీడల్లో ఇది రెండో స్వర్ణం మాత్రమే. చివరిసారిగా 1982లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా గేమ్స్‌లో భారత్ స్వర్ణం సాధించింది. మళ్లీ ఇన్నేళ్లకు ఆ ఘనతను పునరావృతం చేసింది. ఈ విజయంతో భారత జట్టు 2028లో జరగనున్న లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించడం మరో విశేషం. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఫైనల్‌కు ముందు సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 2-0 తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక విజయంపై క్రీడా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. కాగా, తాజా స్వర్ణంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ బంగారు పతకాల సంఖ్య 16కి పెరిగింది.

## గతంలో నఖ్వీ నుంచి ట్రోఫీ వద్దన్న భారత్.. ఇప్పుడు ఆసియా క్రీడల ఫైనల్ వేళ మరో ఆసక్తికర పరిణామం



భారత్-పాకిస్థాన్ మధ్య ఆసియా క్రీడల పురుషుల క్రికెట్ స్వర్ణ పతక మ్యాచ్ వేళ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఈ మ్యాచ్‌కు హాజరు కావడం లేదు. గతంలో ఆసియా కప్ భారత్ గెలిచినప్పుడు నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోకపోవడం, ఇటీవల భారత మహిళల జట్టు కూడా ఇదే విధంగా వ్యవహరించడంతో.. ఈసారి ఏషియన్ గేమ్స్ ఫైనల్ తర్వాత ఏం జరుగుతుందన్న ఆసక్తి నెలకొంది. 2025 పురుషుల టీ20 ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించింది. ఫైనల్‌లోనూ విజయం సాధించిన భారత జట్టు.. నఖ్వీ నుంచి ట్రోఫీ స్వీకరించలేదు. ఇటీవల జరిగిన మహిళల టీ20 ఆసియా కప్ ఫైనల్‌లో శ్రీలంకను ఓడించిన భారత మహిళల జట్టు కూడా నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోలేదు. ఆసియా క్రీడల్లో గెలిస్తే మళ్లీ నఖ్వీ చేతుల మీదుగా భారత్ స్వర్ణ పతకాలు తీసుకోవాల్సి వస్తుందన్న విశ్లేషణలు వెలువడ్డాయి. దీంతో భారత్ పతకాలు స్వీకరి స్తుందా? లేదా? అనే ఆసక్తి వ్యక్తమైంది. కానీ, ఆయనే స్వయంగా రాననడంతో ఉత్కంఠకు తెరపడింది. ముందుగా ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో నిషిన్‌లోని కారోగి స్పోర్ట్స్ పార్క్‌లో జరిగే ఫైనల్స్‌కు నఖ్వీ రాలేకపోతున్నట్లు ఏసీసీ వెల్లడించింది. భారత్, పాకిస్థాన్‌తో పాటు.. కాంస్య పతకం కోసం ఆడనున్న బంగ్లాదేశ్, శ్రీలంకకు కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నఖ్వీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్‌గానే కాకుండా, ఆ దేశ కేంద్ర ప్రభుత్వంలో అంతర్గత వ్యవహారాల మంత్రిగానూ ఉన్నారు.

## 2027 వరల్డ్ కప్: పాకిస్థాన్‌ను ట్రోల్ చేసిన పార్థివ్ పటేల్



2027 వన్డే ప్రపంచకప్ కోసం ఐసీసీ ప్రకటించిన నూతన ఫార్మాట్‌పై భారత మాజీ వికెట్ కీపర్-బ్యాటర్ పార్థివ్ పటేల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ షెడ్యూల్ చూసి పాకిస్థాన్ జట్టు ఎంతో సంతోషించి ఉంటుందని చమత్కరించాడు. స్టార్ స్పోర్ట్స్ చర్చా కార్యక్రమంలో మాట్లాడుతూ, "జట్లు వేర్వేరు దృక్పథాలతో ఈ షెడ్యూల్‌ను చూస్తాయి. భారత్ కనీసం సెమీఫైనల్స్‌కు చేరుకోవాలని భావిస్తుంది. కానీ, ఈ షెడ్యూల్ చూశాక పాకిస్థాన్ మాత్రం, 'మనం కచ్చితంగా సూపర్ 7 దశకు చేరుకుంటాం, ఆ తర్వాత సంగతి అప్పుడు చూద్దాం' అనుకుంటుంది. ఈ షెడ్యూల్ పట్ల పాకిస్థాన్ ఎంతో సంతృప్తిగా ఉంటుంది. రెండో రౌండ్‌కు సులభంగా చేరుకోవచ్చని వారు భావిస్తుంటారు" అని పార్థివ్ పటేల్ పేర్కొన్నాడు. 2027 అక్టోబర్ 2 నుంచి దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే ఆతిథ్యంలో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఇందులో 12 జట్లను ఆరేసి చొప్పున రెండు గ్రూపులుగా విభజిస్తారు. ప్రతి గ్రూప్ నుంచి అగ్రస్థానంలో నిలిచిన మూడు జట్లతో పాటు, మెరుగైన ప్రదర్శన కనబర్చిన నాలుగో స్థానంలోని ఒక జట్టు 'సూపర్ 7' దశకు అర్హత సాధిస్తాయి. సూపర్ 7 దశలో ప్రతి జట్టు మిగిలిన ఆరు జట్లతో తలపడాల్సి ఉంటుంది. ఇందులో టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్ జట్లు ఒకే గ్రూప్ (గ్రూప్-ఎ)లో ఉన్నాయి. వీటితో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్, జింబాబ్వే, ఒక క్వాలిఫయర్ జట్టు ఈ గ్రూపులో ఉన్నాయి. ఈ ఫార్మాట్ ప్రకారం, భారత్-పాకిస్థాన్ జట్లు గ్రూప్ దశలో ఒకసారి, సూపర్ 7 దశలో మరోసారి తలపడే అవకాశం ఉంది.




PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.